అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 18 మే 2023
పేజీలు : 04

జనసంద్రంగా శత జయంతి వేడుకలు

- పసుపు మయంగా పట్టణం
- వాల్మీకి సర్కిల్ నుండి వేదిక వరకు ఊరేగింపు

శత జయంతి ఉత్సవ ఊరేగింపులో అతిరథ మహారథులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిను ఊరేగింపుగా మోసుకెళ్తున్న తేదేపా కార్యకర్తలు

ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో వేల సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు.. ,జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

మడకశిర టౌన్, మే 17 ప్రభాతవార్త

నటసార్వభౌముడు సంక్షేమ పథకాల ఆధ్యుడు అయినటువంటి నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకలు మడకశిర పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణం మొత్తం పసుపు మయంగామారిపోయింది ఎటు చూసినా పసుపు జెండాలు కార్యకర్తల పసుపు చొక్కాలతో పసుపు మయంగా మారింది. ఎటు చూసినా స్వాగత తోరణాలు కార్యకర్తల్లో ఉత్సాహం జాతరను తలపించే రీతిలో జయంతి వేడుకలు నిర్వహించి ఘనమైన నివాళిని ఆ మహనీయునికి అర్పించగలిగామన్న ఆత్మ విశ్వాసాన్ని కార్యకర్తల్లో పెంపొందించగలిగారు. ఈ శత జయంతి వేడుకలు జిల్లా స్థాయిలో మడకశిరలో నిర్వహించాలని భావించినప్పటి నుంచి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం కోసం గత వారం రోజులుగా కార్యకర్తలు శతజయంతిని ఘనంగా నిర్వహించడానికి తలమునకలయ్యారు. తొలత జిల్లా నేతలకు వాల్మీకి సర్కిల్‌లో స్వాతం పలికారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్ద జిల్లా నేతలు పార్థసారధి పల్లె రఘునాథరెడ్డి, కందికుంట వెంకటప్రసాద్, పరిటాల సునీత, శ్రీరాములు రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, స్థానిక నేతలు, వైభవంగా ఆహ్వానించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన శతజయంతిని పురస్కరించుకుని 101 టెంకాలను కొట్టారు. ర్యాలీలో జిల్లా నేతలు తరలిస్తూ ఉంటే కార్యకర్తలు నినాదాలతో చంద్రబాబుకు నారాలోకేష్‌కు జిందాబాద్‌లు కొడుతూ స్థానిక నేత గుండుమల తిప్పేస్వామికి ఘనంగా జేజేలు కొడుతూ ఎంతో ఉత్సాహంగా వేదిక వద్దకు తరలి వచ్చారు.

పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి...జిల్లా కలెక్టర్

నూతన భనంను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ గౌతమి , ఎమ్మెల్యే, ఎంపితో మాట్లాడుతున్న కలెక్టర్

డి.హిరేహాళ్ మే 17 ప్రభాతవార్త

నాడు-నేడు పనులను పరిశీలించి కల్టెర్

సచివాలయ, రైతుభరోసా కేంద్రాలు, హెల్త్ వెల్‌నోన్ కేంద్రాల భవనాలు, నాడు-నేడు భవనాల నిర్మాణం త్వరిత గతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్లు, ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ గౌతమి ఆదేశించారు. బుధవారం డి.హిరేహాళ్ మండల పర్యటనలో భాగంగా ముందుగా గ్రామ సర్పంచి లక్ష్మి, ఎంపి తలారి రంగయ్య, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, ఆర్డీఓ నిశాంత్‌రెడ్డి లతో కలిసి రూ.90లక్షలతో నిర్మించిన రెవెన్యూ నూతన భవనాన్ని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఆమె మండల కేంద్రంలోని నిర్మాణంలో ఉన్న సచివాలయ భవనం, ఎస్సీ కాలనీలో 71లక్షలతో నిర్మాణంలో నాడు-నేడు పాఠశాల భవనం పనులను తనిఖీచేసి భవనాల నిర్మాణం సకాలంలో పూర్తిచేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. అనంతరం జాజరకల్లు సమీపంలో ఏర్పాటు చేయనున్న ఏకో స్టీల్ పరిశ్రమ యాజమాన్యం వారు కొనుగోలుచేసిన భూములను పరిశీలించారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీచేసి చిన్నారుల హాజరు, రికార్డుల నిర్వహణ, వసతులు తదితర అంశాలపై ఆ అసంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రంకు నాడు-నేడులో భవన వసతుల కల్పనకు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ ఇతర అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో సోమలాపురం సచివాలయ సముదాయాన్ని పరిశీలించి అక్కడి సచివాలయ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తను పలు విషయాలపై వివరాలు అడిగి సిబ్బంది సరైన సమాదానాలు ఇవ్వకపోవడంతో విధులపట్ల సక్రమంగా వ్యవహరించాలని సిబ్బందిని ఆమె మిగతా 2 లో

అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టరా

- పంచాయితీ అధికారులపై జడ్పి చైర్మన్ అసంతృప్తి

అనంతపురం సిటీ, మే 17 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం రూరల్ పరిధిలో రోడ్లకు ఇరువైపులా అక్రమ నిర్మాణాలతోపాటు ఇష్టారాజ్యంగా హోటళ్లు ఏర్పాటు చేస్తున్నారని వాటికి ఏ మేరకు పన్నులు వసూలు చేస్తున్నారని అక్రమ నిర్మాణాలను పట్టించుకోరా అని పంచాయితీ అధికారులపై జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అసంతృప్తి వ్యక్తంచేశారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం గ్రామీణ అభివృద్ధి, విద్య, వైద్యం స్థాయి సంఘాల సమావేశాన్ని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగాజడ్పి చైర్మన్ మాట్లాడుతూ.. అనాధ శరణాలయాలు, ఇంటి పన్నులు చేస్తున్న పంచాయితీ అధికారులు, ఇష్టాను రాజ్యంగా భవనాలు నిర్మిస్తున్న వాటిపై ఏ మేరకు పన్నులు వసూలు చేస్తున్నారని డిపిఓను ప్రశ్నించారు. అంతేకాకుండా పదుల సంఖ్యలో ప్రధానరోడ్లకు ఇరువైపులా రెస్టారెంట్లు పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నారని, వాటికి ఏ మేరకు అనుమతులు ఇస్తున్నారని ప్రశ్నించారు. వీటిపై రెండు రోజుల్లో సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు. అదే విధంగా జలకళ పథకం ద్వారా అనేక గ్రామాల్లో నేటికీ రైతులకు ఉచిత బోర్లు వేయలేదని, ఇలా అయితే పథకం ద్వారా రైతులకు ఏ విధంగా లబ్ది చేకూరుతుందని ప్రశ్నించారు. జలకళ పథకంలో జడ్పిటిసిల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 10వ పరీక్ష ఫలితాల్లో కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆశించిన స్థాయిలో రిజల్టురాలేదని మిగతా 2 లో

ప్రజలకు అందుబాటులో పోలీసులు

- నూతన రూరల్ డిఎస్పీ కార్యాలయం ప్రారంభం -రూరల్ డిఎస్పీ వెంకట శివరెడ్డి

డిఎస్పీకి పుష్పగుచ్చం అందజేస్తున్న సిఐ, ఎస్సైలు , డిఎస్పి కార్యాలయం రిబ్బన్‌కట్ చేస్తున్న డిఎస్పీ ,బాద్యతలు చేపడుతున్న డిఎస్పీ

రాప్తాడు, మే 17 ప్రభాతవార్త

ప్రజలకు అందుబాటులో పోలీసు సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని డిఎస్పి వెంకట శివారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని నూతన రూరల్ డిఎస్పి కార్యాలయం డిఎస్పి వెంకటశివారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. అనంతరం ఇటుకలపల్లి సిఐ మోహన్ రూరల్ సిఐ భాస్కర్‌గౌడ్, రాప్తాడు ఎస్ఐ ఆంజినేయులు, స్టేషన్ సిబ్బంది, ఆత్మకూరు, బుక్కరాయ సముద్రం, గార్లదిన్నె, నార్పల, ఎస్సైలు, ఏఎస్ఐలు, డిఎస్పీకి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. నిత్యంప్రజలకు అందుబాటులో ఉంటూ పరిపాలనా సౌలభ్యాన్ని పెంచుకునేందుకుపాత భవనాన్ని నూతన హంగులతో ఏర్పాటు చేయడం శుభ పరిణామము అన్నారు. ఇకపై సబ్ డివిజన్లలోనే అధికారులకు ప్రజలకు ఈ కార్యాలయం అందుబాటులో ఉంటుంది అని తెలిపారు. అదే విధంగా ప్రజలకు ఎల్లవేళలా ఎటువంటి సమస్యలు వచ్చినా ఎలాంటి సందేహాలు లేకుండానిరభ్యంతరంగా స్టేషన్‌కి వచ్చి పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు.

సమస్యల పరిష్కారానికై ఉద్యోగుల ఉద్యమం

నగరంలో భారీ ర్యాలీ నిర్వహిస్తు ఉద్యోగ సంఘాల నేతలు

ఏపి జెఏసి అమరావతి నేత బోజరాజు మాట్లాడుతున్న దృశ్యం

అనంతపురం, మే 17 ప్రభాతవార్త బ్యూరో

సదస్సుకు పెద్ద ఎత్తున హాజరైన ఉద్యోగులు

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అనంతపురంలో బుధవారం ఉద్యోగులు భారీ ఎత్తున నినదించారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ కదం తొక్కారు. ఈ సందర్భంగా ఏపి జేఏసీ అమరావతి అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అనంతపురంలో రెండో ప్రాంతీయ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. 69 రోజులుగా ఉద్యమం చేస్తున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. ఆర్థిక పరమైన అంశాలను పరిష్కరించాలని కోరుతున్నా పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ఇప్పటిదాకా శాంతియుత ఉద్యమం చూశారని, ఇక నుంచి తీవ్రస్థాయిలో ఉంటుందన్నారు. ఉద్యోగులకు సంబంధించిన న్యాయమైన సమస్యలను పరిష్కరించలేదన్నారు. తమకు రావాల్సిన డీఏలు ఇవ్వడం లేదన్నారు. సిపిఎస్ రద్దు ఊసే ఎత్తడం లేదన్నారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యను పరిష్కరించ లేదన్నారు. తమకు ఇస్తామని ఇళ్ల స్థలాలకు దిక్కు లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగి రావాలని, లేక పోతే ముందు ఉద్యమం తీవ్ర స్థాయిలో ఉంటుందని హెచ్చరించారు. ప్రభుత్వం లిఖిత పూర్వకంగా ఇచ్చిన హామీలను నెరవేర్చనందునే ఉద్యోగులు రోడ్లపైకిరావాల్సి వచ్చుందన్నారు.

నకిలీ కరెన్సీ, బంగారం విక్రయాల పట్ల

ప్రజల అప్రమత్తంగా ఉండాలి

- పోలీసుల అదుపులో భారీ ఎత్తున మారుస్తున విక్రేత - రూ.21 లక్షల నకిలీ కరెన్సీ, బంగారం స్వాధీనం - వివరాలు వెల్లడించిన ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి , పోలీసులు స్వాధీనం చేసుకున్న నకిలీ కరెన్సీ, బంగారం

పుట్టపర్తిరూరల్, మే 17, ప్రభాతవార్త

సమాజంలో నకిలీ కరెన్సీ, నకిలి బంగారాన్ని విక్రయిస్తూ మోసాలకు పాల్పడుతున్న విక్రేతల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి మాట్లాడుతూ, కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లికి చెందిన బుక్కె గోవింద నాయక్ అనే నిందితుడు గత కొంతకాలంగా ప్రజలకు నకిలీ కరెన్సీతో పాటు నకిలీ బంగారాన్ని విక్రయిస్తూ మోస గిస్తున్నాడన్నారు. ఈ క్రమంలో రాబడిన పక్కా సమాచారం మేరకు ధర్మవరం పట్టణ సిఐ టి.సుబ్రమణ్యం, ముదిగుబ్బ ఎస్ఐ హేమాంత్‌కుమార్‌లు తమ సిబ్బందితో ముదిగుబ్బ పోలీస్ స్టేషన్ పరిధిలోని కదిరి వైపు వెళ్ళే రహదారిలోని రైల్వే గేట్ సమీపంలో అర్థరాత్రి తనిఖీలు నిర్వహిస్తుండగా హ్యుందాయ్ వెనూ కారులో వెళుతున్న బుక్కె గోవిందనాయక్ పోలీసుల చూసి పారిపోవడానికి ప్రయత్నించగా, చేజ్ చేసి పట్టుకొని అతని నుండి రూ.21 లక్షల 500 నోట్ల నకిలీ కరెన్సీతో పాటు 50 గ్రాముల ఒకరిజినల్ బంగారు బిస్కెట్, 102 గ్రాముల బరువు ఉన్న మరో నకిలీ బంగారు బిస్కెట్, 185 గ్రాములు ఉన్న నకిలీ బంగారు చైనుతో పాటు కారును సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్‌పి వివరించారు. నిందితుడిపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. గతంలో కూడా నిందితుడిపై కదిరి రూరల్, ప్రొద్దుటూరు 1టౌన్, తనకల్లు పోలీస్ స్టేషన్‌లలో 3 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రజలు ఇటువంటి వాటి జోలికి వెళ్ళకుండా అప్రమత్తంగా ఉండాలని, నకిలీ కరెన్సీ, బంగారం విక్రయించిన వారితో పాటు వాటిని కొనుగోలు చేసి మారకం చేసే వారిపై కూడా కఠిన సెక్షన్ల క్రింద కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కేసులోచాకచక్యంగా వ్యవహరించిన ధర్మవరం సబ్‌డివిజన్ పోలీస్ సిబ్బందికి రివార్డు కొరకు సిఫార్సు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో డిఎస్‌పి శ్రీనివాసులు, సిఐ సుబ్రమణ్యం, కంబగిరి రాముడు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతన్న సంక్షేమమే జగనన్న ధ్యేయం - ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రైతులకు స్ప్రేయర్లు, స్ప్రింక్లర్లు, పైపులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

శింగనమల, మే 17 ప్రభాతవార్త

రైతులకు సబ్సిడి కింద స్ప్రింక్లర్లు, స్ప్రేయర్లు, పైపులు ఇవ్వడం వల్ల రైతన్నకు అండగా ఉండేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, ఇతరులకు 80 శాతం సబ్సిడితో పంపిణీ చేస్తున్నారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ సిపి అధికారంలోకి వచ్చాక రైతన్న సంక్షేమమే జగనన్న ధ్యేయంగా పని చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామంలో నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో వెస్ట్ న ర్సాపురం ప్రాజెక్ట్ కింద వ్యవసాయ ఉత్పాదక పెంపుదలలో భాగంగా రైతులకు సబ్సిడిపై తైవాన్ స్ప్రేయర్స్, బ్యాటరీ స్ప్రేయర్స్, తార్పాలిన్ పట్టలు, పివిసి పైపులు, స్ప్రింక్లర్లు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా 95.84లక్షలతో 287 మంది రైతులకు వ్యవసాయ పరికరాలు ఇవ్వడం జరుగుతోందన్నారు. చిన్న జలాలపురం గ్రామంలో వాటర్ షెడ్డు ఉండటంతో రైతులు ఉత్పాదకత పెంచుకోవడానికి వ్యవసాయ పరికరాలు ఇవ్వడం జరిగిందన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారిని ప్రోత్సహించేందుకు సబ్సిడిపై పరికరాలు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని, తమ నాయకుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రైతుల సంక్షేమం కోసం ఎంతో కృషిచేస్తున్నారని, మిగతా 2 లో

ప్రజా సమస్యల పరిష్కారమే గడప గడపకు కార్యక్రమం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే

ధర్మవరం,మే 17,ప్రభాతవార్త: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ఇందులో బాగంగానే తాను ఈ కార్యక్రమాన్ని చేపట్టడంలో నాకేంతో సంతోషాన్ని కలిగిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇందులో భాగంగానే బుధవారం 30వ వార్డులో గడప గడప కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు.ఇంటింటికి తిరుగుతూ పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫతకాలను అందించడం జరుగుతుందని అయన తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ ఫతకాలు అందుతున్నాయా?లేదా? ఇంకా ఎమైనా సమస్యలు ఉన్నాయా? అని ఆప్యా యంగా ప్రజల్ని అడుగుతూ ముంతుకు సాగుతున్నారు.ఈ సందర్బంగా వార్డు ప్రజలు సీసీ రోడ్లు,డ్రైనేజీలు లేకపోవడంతో చిన్న పాటి వర్షం వచ్చినా ఇళ్ళలోకి నీరు చేరుతుందని వారు ఎమ్మెల్యేకు తెలియజేశారు.స్పందించిన ఎమ్మెల్యే వార్డులో ఇప్పటికే డ్రైనేజి పనులు జరుగుతున్నాయని,నిర్మాణం పూర్తయిన వెంటనే సీసీ రోడ్లు కూడా తప్పక వేయిస్తామని తెలిపారు.అంతే కాకుండా సాంకేతిక తప్పిదాల కారణంగా ఇంటి పట్టాలు,పెన్షన్లు రావడం లేదని చెప్పడంతో సచివాలయ సిబ్బంది,హౌసింగ్ అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని వారు ఆదేశించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో 12 వేలకు పైగా ఇళ్ల లేని పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేశామని జగనన్న కాలనీలో 1.50 సెంట్ల స్థలంలో మగ్గం షెడ్డు నిర్మాణానికి, అనుకూ లంగా ప్రభుత్వం ఇల్లు నిర్మిస్తుందని తెలిపారు. అదేవిధంగా వైయస్సార్ ఆసరా పథంకం ద్వారా ప్రతి సంవత్సరం ద్వాక్రా అక్కా చెల్లెళ్లకు ఆర్థిక సహాయాన్ని కూడా అంధిస్తూన్నామని తెలిపారు.ప్రతి కుటుంబము అధివృద్ది బాటలో నడవాలని ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశయమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు భాగ్యలక్ష్మి,పెనుజూరు నాగరాజు,వార్డు కౌన్సిలర్ బోయ రమాదేవి,వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి అమర్నాథ్‌రెడ్డి,వైఎస్ఆర్సిపి నాయకులు,ఇంచార్జ్‌లు పాల్గొన్నారు.

రాయదుర్గంలో సమస్యల శాశ్వత సరిష్కారానికి వృషి చేస్తాం - జిల్లా కలెక్టర్ గౌతమి



కలెక్టర్‌ను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్,కౌన్సిలర్లు,వైసిపి నాయకులు

రాయదుర్గం,మే 17.ప్రభాతవార్త:

రాయదుర్గం పగ్గణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు జిల్లా కలెక్టర్ గౌతమిని మర్యాధ పూర్వకంగా మునిసిపల్ చైర్ పర్సన్ పోరాళ్ళ శిల్ప కలిశారు.ఈ సందర్బంగా రాయదుర్గం పురపాలక సంఘం అభివృద్ధి పనుల గురించి చర్చించయారు.అధిక వర్షాల కారణంగా పట్టణంలోని పలు వార్డులు ముంపుకు గురి కావడం జరిగింది.డ్రైనేజి కల్వర్టులు సరిగా లేనందున వర్షపు నీరు రోడ్ల రైకి,షాపులలోకి రావడం జరిగింవన్నారు.బైపాస్ రోడ్డు దిగువ నీరు నిల్వ ఉండడంతో విహనాలు రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.వర్షపు నీళ్ళను మళ్లించె విదంగా చూడాలన్నారు.అన్ని లేఔట్ల యందు కరెంటు, నీటి సదుపాయం కల్పించేందుకు నిధులు మంజూరుకు కృషి చేయాలన్నారు.ప్రతి ఒక్కరు ఇల్లు నిర్మిచు ఉనేలా చైర్ పర్సన్,వార్డు కౌన్సిలర్లు కృషి చేయాలని తెలిపారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలోనే రాయదుర్గంలో పర్యటించి సమస్యలకు శాశ్వత పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు గౌని లావణ్య, శ్రీనివాసరెడ్డి,వార్డు ఇంచార్జ్‌లు పోరాళ్ళ శివ,రామాంజనేయులు తదతరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేద్దాం

- వైకాపాకు సామధి కట్టి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేద్దాం

- జిల్లా తేదేపా నేతల పిలుపు

మడకశిర టౌన్, మే 17 ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంక్షేమ పథకాల ఆద్యుడు నందమూరి తారక రామారావు ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని తేదేపా శ్రేణులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని యాదవ కళ్యాణ మండపం ఆవరణంలో ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ జీవిత చరిత్రపై బయోపిక్ చిత్రాన్ని ప్రదర్శించి చిన్నారులచే నృత్య కళలను ప్రదర్శింప చేశారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి,జ్యోతిప్రజ్వలన చేసి జయంతి వేడుకలను ప్రారంభించారు.

జిల్లా అధ్యక్షులు పార్థసారధి మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి,నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, పరిటాల శ్రీరాములు, సవితమ్మ తదితర నేతలు ప్రసంగిస్తూ ఎన్టీఆర్ వ్యక్తి కాదని ఒక చరిత్ర అని పేర్కొన్నారు. పార్టీ స్థాపించిన అనతి కాలంలోనే అధికారాన్ని చేజిక్కించుకుని ప్రపంచ చరిత్ర పుటలలోనే ప్రసిద్ధి కాంచారని పలువురు పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిని కాంక్షించిన ఎన్టీఆర్ కూడు, గూడు, గుడ్డ అన్న నినాదంతో పేద ప్రజల అభ్యున్నతిని కాంక్షించిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అన్నా రు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టినప్పుడు ఆవిర్భవించిన పార్టీనేడు దేశంలోనే ఎంతో ఆదర్శవంతమైన పార్టీగా గణితికెక్కిందని పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సంక్షేమాన్ని పరుగులెత్తించి అభివృద్ధిని విస్తరించి చేస్తే నేడు అధజకారంలో ఉన్న వైకాపా సంక్షేమంలో కోత విధించి అభివృద్ధిని ఆటకెక్కించిందని పలువురు నేతలు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, మండల కన్వీనర్లు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ, మైనార్టీ సెల్ అధ్యక్షులు భక్తర్, గుండుమల రాధాకృష్ణ, గుండుమల జయప్ప, గుండుమల చంద్రప్ప, నరసింహామూర్తి, శివ రుద్రప్ప, మల్లికార్జున, డాక్టర్ కృష్ణమూర్తి, సుబ్బా రాయుడు, పుల్లయ్యచౌదరి, దాసిరెడ్డి, లక్ష్మినారాయణ, రవి, మనోహర్, మదనపు టప్ప, కన్నా తదితరులు పాల్గొన్నారు.

జనసేన అంటే సీఎం జగన్‌కు జ్వరం

- పవన్ కళ్యాణ్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక కుయుక్తులు - అవినీతి సామ్రాట్ ప్యాకేజీల గురించి మాట్లాడడం సిగ్గు చేటు - జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్

జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్

అనంతపురం అర్బన్, మే 17 ప్రభాతవార్త

ఓ వైపు తీవ్రమవుతున్న ప్రజా వ్యతిరేకత, మరోవైపు ప్రజా మన్ననలు పొందుతూ.. జనహృదయనేతగా పవన్ కళ్యాణ్ సారధ్యంలో ఎదుగుతున్న జనసేన అంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జ్వరం పట్టుకుందని, జనసేన జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అవినీతి సామ్రాట్‌గా కోర్టు కేసులు ఎదుర్కొంటున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎలాంటి అవినీతి మరకలు, ఈడి కేసులు, ఫ్యాక్షన్ నేపత్యం లేని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ను విమర్శించడాన్ని వరుణ్ తీవ్రంగా ఖండించారు. ఓవైపు సినిమాలు చేస్తూ.. అందులో వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వం వస్మరించిన కౌలు రైతుల కోసం ఇచ్చిన మహోన్నత రాజకీయ నేత పవన్ కళ్యాణ్ అన్నారు. అలాంటి ఆయనను పట్టుకుని ప్యాకేజీ స్టార్ అని విమర్శించడం చూసుంటే వైసీపీకి జనసేన అన్న.. వపన్ కళ్యాణ్ అన్న ఎంత భయమో తెలుస్తోందన్నారు. మాటకు ముందు దమ్ము ధైర్యం గురించి మాట్లాడే సీఎం జగన్మోహన్‌రెడ్డి కుత్రలు, కుయుక్తులు, కుటిల తంత్రాలు మాని.. పవన్ కళ్యాణ్‌ను రాజకీయంగా ప్రత్యక్షంగా ఎదుర్కోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో పొత్తులు అన్నది ఒక సహజ ప్రక్రియ, మా అధినేతపవన్ కళ్యాణ్ ఆ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకున్న జన సైనికులుగా తామంతా కట్టుబడి ఆయన బాటలో నడుస్తామన్నారు. మా గురించి వైసీపీ నేతలకు దిగులు అవసరం లేదన్నారు. మీకు చేతనైతే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయండన్నారు. చేత కాకపోతే దిగిపోండన్నారు. అంతేకాని మీ అసమర్థతను కప్పి పుచ్చు కునేందుకు పవన్ కళ్యాణ్‌పై విమర్శిలు చేస్తేప్రజలే తగిన గుణ పాఠం చెబుతారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ముక్త ఆంధ్రప్రదేశ్ ఏకైక అజెండాగా జనసేన పవన్ కళ్యాణ్ సారథ్యంలో ముందుకెళ్తుం దన దంలో ఏ మాత్రం సందేహం లేదన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి ఎన్ని రెచ్చగొట్టి వ్యాఖ్యలు చేసినా వైసీపీ పతనమే లక్ష్యంగా జనసేన పని చేస్తుందని టిసి వరుణ్ స్పష్టం చేశారు. మరొకసారి పవన్ కళ్యాణ్‌పై అనవసర వ్యాఖ్యలు చేస్తే మూల్యం తప్పదని హెచ్చరించారు.

ముస్లింల పక్షపాతి సీఎం జగన్

- హజ్ యాత్ర అదనపు సబ్సిడి ఇవ్వడం అభినందనీయం - వక్ఫ్‌బోర్డు చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్

మాట్లాడుతున్న వక్ఫ్‌బోర్డు చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్

అనంతపురం సిటీ, మే 17 ప్రభాతవార్త

ముస్లింల పక్షపాతిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని విధాలుగా ముస్లిం సంక్షేమం అభివృద్ధికి కృషి చేస్తున్నారని, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. పవిత్ర హజ్‌యాత్రకు రాష్ట్రం నుంచి వెళ్తున్న హాజీలకు వారిపై పడుతున్న అదనపు భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు ముందుకు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లిం మైనార్టీల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ముస్లింలకు ఏ సమస్య వచ్చినా తానున్నానంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు వస్తూ ఇంత ఆర్థిక భారమైన భరిస్తుండటం ముస్లింల పట్ల ముఖ్యమంత్రికి ఉన్న ప్రేమకు నిదర్శనమన్నారు. అయితే టీడీపీ పాలనలో ఏనాడూ ముస్లింల సంక్షేమాన్నిపట్టించుకోని ఆ పార్టీ నేతలు నేడు కపట ప్రేమను కనబరు స్తుండటం సిగ్గు చేటు అన్నారు. టీడీపీ నేతలు ఎన్ని కుత్రలు చేసినా ముస్లిం మైనార్టీ నేతలు వైఎస్ ఆర్ కుటుంబం నుంచి విడదీయలేరని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, మహ్మద్ తల్వా, జిల్లా వక్ఫ్‌బోర్డు జాయింట్ సెక్రెటరీ ఖాజా, కార్పోరేటర్లు రహం తుల్లా, అబుసాలెహా, నాయకు లు గఫార్, కోవూరు నగర్ ఖాజా, కన్వీనర్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

పట్టు రైతులకు ప్రోత్సాహం

- మల్బరీ సాగుతో రైతులు సత్ఫలితాలు సాధించాలి

- జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

పట్టుపురుగుల కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

కదిరి, మే 17 ప్రభాతవార్త

పట్టురైతులకు మరింత ప్రోత్సా హం అందించడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ టి.అరుణ్‌బాబు పేర్కొ న్నారు. బుధవారం మున్సి పాలిటీ పరిధిలోని మూర్తి పల్లిలో రైతు చౌదరికి చెందిన మల్బరీ తోటను పరిశీలించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభు త్వం నుంచి మల్బరీ రైతులకు అవసరమైన సహకారం అందే విధంగా ప్రత్యేకమైన చొరవ తీసుకుం టామ న్నారు. రైతులు మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మల్బరీ తోటను పరిశీలించి రైతు కు మల్బరీ సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నల్లచెరువు మండలంలోని మేళవాండ్లపల్లి గ్రామం వద్దగల సాగు చేసిన మల్బరీ తోటలను కలెక్టర్ పరిశీలించారు. మల్బరీతోట పట్టుపురుగుల పెంపకం షెడ్డు, పెంపకం, పంట గురించి రైతులు శంకర్‌రెడ్డి, కృష్ణరెడ్డి లతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమల శాఖ జేడి పద్మమ్మ, ఆర్డిఓలు భాగ్యరేఖ, రాఘవేంద్ర, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓణీల వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

ఓణీల పంక్షన్‌లో మాజీ మంత్రి రఘువీరారెడ్డి

గుడిబండ, మే 17 ప్రభాతవార్త

గుడిబండ మండల పరిధిలోని యస్.రాయాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దొడ్డిరప్ప మనవరాళ్లు నిఖిత, మధుల ఓణీల వేడుక కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షులు నీలకంఠాపురం రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధాకర్ పాల్గొని చిన్నారులు లిఖిత, మధులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గుడిబండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగరాజు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఈశ్వరప్ప, మండలంలోని కాంగ్రెస్ నాయకులు నాచేపల్లి రాజశేఖర్, ఈరన్న, దీన్ని హట్టి, కరియన్న, ఈశ్వర్, సన్నిరప్ప, గోవిందప్ప, కర్ణాకర్, స్థానిక నాయకులు వాజీరావు, మీసేవ రవికుమార్, ఈరన్న, షన్ముఖ తదితర కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన హంగులతో ఎంపిడిఓ కార్యాలయం పున:ప్రారంభం

ఎంపిడిఓ కార్యాలయ పున:ప్రారంభ శిలాఫలకంను శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

ఎంపిడిఓ కార్యాలయం ముఖద్వారం రిబ్బన్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

నల్లచెరువు, మే 17, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం రూ. 16.50 లక్షలతో ఆధునీకరించి, నేడు ప్రారంభించుకుంటున్న ఎం పిడిఓ కార్యాలయం ప్రారం భోత్సవానికి కదిరి ఎమ్మెల్యే సిద్దారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని, కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్లచె రువు మండల ఎంపిడిఓ కార్యాలయం ఆధునిక నూతన హంగు లతో సౌకర్యాలతో కార్యాలయానికి వచ్చే ప్రజలకు సౌక ర్యవంతంగా ఉండే విధంగా ఏర్పాటు చేసుకొని ప్రారంభించు కోవడ ం సంతోష ంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహ న్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని ప్రభుత్వ కార్యాలయాలు నూతన హంగులతో డిజిట లైజేషన్ చేయడం జరిగిందన్నారు. ప్రజలు వారి ఇంటివద్దనే ఉండి వారికి అవసరమైన ప్రభుత్వ సేవలను వాలంటీర్‌ల ద్వారా ప్రభుత్వ సేవలు పొందు తున్నారన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో అద్బు తమైన భవనాలను నిర్మించి ప్రభుత్వ సేవ లను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడమే కాకుండా ప్రభుత్వ సేవలను ప్రజల చెంతకే చేరువ చేయడం జరిగిందన్నారు. ఇలాం టి జనరంజకమైన పాలన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభు త్వంలోనే సాధ్యమన్నా రు. అన్ని వసతులతో కూడిన భవనాన్ని ఆధునికరించిన కాంట్రాక్టర్ హరినాథ్‌రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శకుంతల, ఈఓ ఆర్‌డి దివాకర్, ఎంపిపి రమ ణారెడ్డి, వైస్ ఎంపిపి నారాయణస్వామి, బలారపు రామలక్ష్మీ, ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, నరసింహారెడ్డి, సద్దపల్లి సునియా, టెంపుల్ చైర్మెన్ భాస్కర్‌రె డ్డి, సర్పంచ్ పంఛరత్నమ్మ, గంగాదేవి, కోఆప్షన్ సభ్యులు భర్త బట్టి హైద ర్‌వలి, ఆలయ కమిటీ సభ్యులు గోవిందరెడ్డి, అగ్రి సలహాదారులు ముస్తఫా, జేఏసి కన్వీనర్, రాజశేఖర్,మాజీ సర్పంచ్ రవికుమార్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వం లక్ష్యం

- ఎమ్మెల్యే 'దుద్దుకుంట'

గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట

నల్లమాడ మే 17 ప్రభాతవార్త,

అర్హులందరికీ సంక్షేమ పథకాలను పేదలకు అందించి పేదరికం లేని సమాజ స్థాపన కోసం ప్రభుత్వం పని చేస్తోందని స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని రెడ్డిపల్లి, చారుపల్లి, నల్లమాడ నూతన గ్రామ సచివాలయాల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ ఏర్పాటుతో పనుల కోసం ప్రజలు కార్యాలయం చుట్టు తిరిగే అవసరం ఉండదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ, వార్డు సచివాలయాలను నెలకొల్పి అందులో అన్నీ శాఖలకు చెందిన ఉద్యోగులను నియమించడం ద్వార ప్రజల వద్దకు పాలన తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి దేశంలోనే రోల్ మాడల్‌గా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలుస్తూ ప్రజల మనస్సులను గెలుచుకుంటున్నారన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృ ద్ధి చెందుతున్నా, ప్రతి పక్షనా యకుడు ప్రతి విషయంలో నూ మోకాళ్ల అడ్డుతూ ప్రజలను ఆర్థికంగా ఎదుగుదల లేకుండా చేస్తున్నారని విమర్శి ంచారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కుళ్ళాయ్‌నాయక్, ఎంపీపీ సునితాబాయి, సర్పంచులు, మండల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిహారం సాధించిన ఘనత మనదే..!

- చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోలా రామాంజినేయులు

- 359 కుటుంబాలకు రూ.17.95 లక్షల పరిహారం..!

కార్మికులతో మాట్లాడుతున్న చేనేత కార్మిక సంఘం నాయకులు

తాడిపత్రి, మే 17, ప్రభాతవార్తః 2019 సెప్టెంబరులో యాడికిలో సంభవించిన వరదలకు నష్టపోయిన చేనేత కార్మికుల కుటుంబాలకు నష్ట పరిహారం సాధించిన ఘనత చేనేత కార్మిక సంఘానిదేనని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోలా రామాంజినేయులు పేర్కొన్నారు. స్థానిక కోనరోడ్డులోని చౌడేశ్వరీ దేవాలయంలో బుధవారం చేనేతకార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఆయన పలు విషయాలు వెల్లడించారు. అప్పట్లో పిన్నేపల్లి చెరువు కట్ట రెండు సార్లు తెగిపోవడంతో యాడికి ప్రజలు భారీ వరదలను ఎదుర్కొన్నారని, ఆ సందర్భంగా పలువురు చేనేత కార్మికుల మగ్గాలు పూర్తిగా నాశనమయ్యాయని ఆయన పేర్కొన్నారు. చేనేత కార్మికులకు జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తూ చేనేత కార్మికులు ఆందోళనలు చేపడితే రూ. 5 వేలు మాత్రమే చెల్లిస్తామని ప్రభుత్వం తరపున స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు వంటి పలువురు ప్రజా ప్రతినిధులు హామీలిచ్చారని ఆయన అన్నారు. అయితే ప్రభుత్వం స్పందించకపోతే ఏపీ చేనేత కార్మిక సంఘం ఈ పరిహారం చెల్లింపు కోసం కోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని, దీనికి స్పందిస్తూ ప్రభుత్వం ఇటీవల పరిహారం చెల్లింపుకు జీవో విడుదల చేసిందని కార్మికుల హర్షధ్వానాల మధ్య ఆయన వెల్లడించారు. ఇలా నష్టం జరిగిన ప్రతిసారి చేనేత కార్మికులు కోర్టులను ఆశ్రయించాలంటే వ్యయప్రయాసలతో కూడుకున్న వ్యవహారమని, దీనికోసం ప్రభుత్వం చేనేత పాలసీని అమలు చేయాలని ఆయన డిమాండు చేశారు. చేనేత కార్మికుల కోసం ముద్ర రుణాలివ్వాలని, కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వమే రెండు సెంట్లలో ఇళ్ల నిర్మించి ఇవ్వాలని డిమాండు చేస్తున్నామని ఆయన అన్నారు. చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్న యాడికి, పెద్దపప్పూరు మండలాల్లో చేనేత ఆదర్శ కాలనీలు నిర్మించాలని ఎమ్మెల్యే పెద్దారెడ్డిని డిమాండు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. నిరుపేదలైన చేనేత కార్మికుల పిల్లలు చదువుకోవడానికి జూనియర్, డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు ప్రభుత్వం ముందుకు రావాలని ఆయన కోరారు. 35 ఏళ్లుగా నివాసముంటున్న ఆసుపత్రి కాలనీవాసులకు నివాస పట్టాలివ్వాలని ఆయన పేర్కన్నారు. యాడికిలోని 359 కుటుంబాలకు మగ్గాలు, వార్పులు నష్టపోయిందుకు గానూ రూ. 17,95,000 లు పరిహారం కింద మంజూ రైందని ఆయన వివరించారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మాయకుంట్ల మోహన్, జిల్లా అధ్యక్షులు బషీర్,సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు సంజీవులు, పెద్దకోట్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించడమే వైసిపి ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్, మే 17 ప్రభాతవార్త

ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించడమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. ప్రజా సంక్షేమయాత్ర పేరుతో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రి మండలంలో చేపట్టిన మూడవ విడత ప్రజా సంక్షేమయాత్ర బుధవారం మూడవ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామం నుండి ప్రారంభమై ఇగుడూరు, గంగాదేవిపల్లి గ్రామాల మీదుగా పులిప్రొద్దుటూరు గ్రామం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాల పథకాల తో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. జగనన్న ప్రభుత్వంలో అరు ్హలైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. పాదయాత్రలో ఎమ్మెల్యే అందరిని ఆప్యాయంగా పలుకరిసూ ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వృద్ధులకు ఫించన్లు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతు న్నాయన్నారు. అర్హులందరికి ఇలాంటి సంక్షేమ పథకాలు అందాలన్నా వచ్చే ఎన్నికల్లో మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి...జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి) హెచ్చరించారు. సచివాలయాల బిల్లులకు సంబందించి వెండర్ ఖాతాకు నిధులు మంజూరు చేస్తున్నారని జీఎస్టీ 18 శాతం కట్ అవుతోందని దీంతో కాంట్రాక్టర్లు నష్ట పోతున్నారని ఎమ్మెల్యే కాపు కలెక్టర్ తీసుకెళ్ళగా అది స్టేట్ పాలసీ అందుకు నేనేమీ చేయలేనని ఆమె సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు బసవకుమార్, ఎంపీడీఓ భాస్కర్‌బాబు, ఎంఈఓ తిమ్మప్ప, డిఈ రాంమోహన్‌రెడ్డి, ఎస్.ఐ.రంగుడుయాదవ్, ఎంపీపీ పవిత్ర, జెడ్పీటీసీ హసీనాబాను, మండల వైకాపా కన్వీనర్ వన్నూరుస్వామి, మండల సచివాలయాల కన్వీనర్ రాళ్ళ తిమ్మారెడ్డి, సర్పంచులు శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జున, హనుమంతరెడ్డి, పరమేశ్వరప్ప, ఎంపీటీసీ శివలింగప్ప, వైకాపా నాయకులు జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్రనాథ్‌రెడ్డి, సీనియర్ నాయకులు సింగాడి జగదీష్, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, తొండ వెంకటేశులు, చంద్రశేఖర్, కురుబ హనుమంతు, అంజిరెడ్డి, ఖాశింపీర, నాగయ్య, వంద్రప్ప, గన్నిగౌడ్, కాంతారావు, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టరా

(మొదటి పేజీ తరువాయి) పాఠశాలలపై జిల్లా విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ చేపడుతున్నారా అని ప్రశ్నించారు. అదే విధంగాకొత్తచెరువు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మందులు ఇవ్వకుండా దుర్వినియోగం చేస్తున్నారని, అలాగేప్రభుత్వ పాఠశాల గ్రౌండ్‌లో ఆకతాయిలు విచ్చల విడిగా మద్యం సేవిస్తున్నారని, పాఠశాల గ్రౌండ్‌లో అపరిశుభ్రత అధికంగా ఉందని స్థానిక జడ్పిటిసి చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో జడ్పిటిసిలు లేవనెత్తిన సమస్యలను వచ్చే సమావేశంలోగా పరిష్కరించాలని ఆయాశాఖలకు ఆదేశించారు. జిల్లా పరిషత్ ద్వారా 15వ ఆర్థిక నిధులతో చేపట్టే పనులకు ప్రతిపాద నలను పంపని మండలాల నుంచి త్వరితగతిన నివేదికలు తెప్పించుకునిపనులు ప్రారంభమయ్యేలా చూడాలని అధికారులను జడ్పి చైర్మన్ సూచించారు. అదే విధంగా అదనపు సమావేశమందిరంలో జడ్పి వైస్ చైర్మన్ నాగరత్నమ్మ అధ్యక్షతన సా ంఘీక సంక్షేమం, జడ్పిటిసి మమత అధ్యక్షతన స్త్రీ, శిశు సంక్షేమ స్టాండింగ్‌కమిటీ సమావేశాలను నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి, డిప్యూటీ సీఈఓ అమృతరాజ్‌తోపాటు పలువురు జడ్పిటిసిలు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతన్న సంక్షేమమే జగనన్న ధ్యేయం - ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి) ఆయన అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. శింగనమల చెరువును లకలైజేషన్ చేయాలని అడిగిన వెంటనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటనే చేశారన్నారు. శింగనమల అభివృద్ధి కొరకు దాదాపు 520 కోట్లురాష్ట్ర ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్.సుధాకర్‌రెడ్డి, ఆగ్రోస్ డిఎం చంద్రబాబు, ఎంపిడిఓ నిర్మలాకుమారి, వాటర్‌షెడ్డు పిఓ ఈశ్వరయ్య, టెక్నికల్ ఆఫీస్ వెంకట నారాయణ, వాటర్‌షెడ్డు చైర్మన్ నగేష్, గ్రామ సర్పంచు వెంకటరాముడు, వైఎస్ఆర్‌సిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షులు ఎన్‌వి.నారాయణ, డీలర్ మల్లికార్జునరెడ్డి, వెంకటరాముడు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

యంఆర్‌పిఎస్, యంయస్‌సి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- యంయస్‌పి రాష్ట్ర అధ్యక్షులు డా.వైకె.విశ్వనాథ్ మాదిగ - సామ్రాట్ కె.బి.మధు మాదిగ సంయుక్త

అనంతపురం న్యూటౌన్, మే 17 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాకు మందకృష్ణ మాదిగ రాక ఉమ్మడి అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా ఈ నెల 19న నవయుగ అంబేద్కర్, మహాజన నేత మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై వివిధ కార్యక్రమాల్లో పాల్గొటారని ఉదయం 9:00 నుంచి 10:00 గంటల వరకు అనాధ ఆశ్రమా లు సందర్శన, 11:00 గంటల నుంచి 2:00 వరకు విహెచ్‌పి ఆధ్వర్యంలో జరిగే కలెక్టరేట్ ముందు ధర్నాలో పాలొ ంటారు. మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల వరకు యంయస్‌పి, యంఆర్‌పిఎస్ ఉమ్మడి జిల్లాల మహా సభ లలిత కళాపరిషత్ సమావేశంలో పాల్గొని మాదిగలకు దశ దిశ నిర్దేశం చేస్తారు. సమావేశం అనంతరం 7:00 గంటలకు ఎమ్మార్పిఎస్ ఎంఎస్‌పి అనుబంధ సంఘాల నూతన మండల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరు గుతుందని నాయకులు తెలి పారు. ఈ కార్యక్రమంలో విహెచ్ పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఓ.పెద్దన్న, జమ్మల మడుగు రవీంద్ర, ఎంఆర్‌పిఎస్ జిల్లా కో కన్వీనర్, బి.కదిరప్ప, రేకులకుం ట వెంకటేష్, హెచ్. గంగాధర్, ఓబులేసు, ఎమ్మార్పి మండల కన్వీ నర్ బి.శ్రీరాములు, నరేష్, పుల్ల ప్ప, చంద్ర, వై.శివశంకర్, విహెచ్‌పి శేఖర్, శీనా, ఎంఎస్ఎం మహిళా నాయకులు స్వాతంత్ర్యకుమారి, రామ కృష్ణ, శివ, జనార్ధన తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

అనుమతులు లేకుండా నడుపుత్ను ఎస్ఆర్ బాలికల జూనియర్ కళాశాలను సీజ్ చేయాలి

- ఎస్ఆర్ బాలికల కళాశాల వద్ద ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, మే 17 ప్రభాతవార్త

.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ అనుమతులు లేకుండా నడుపుతున్న ఎస్ఆర్ బాలికల కళాశాలను సీజ్ చేయాలని కళాశాల ముందు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఇ.కుళ్లాయిస్వామి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శిపరమేష్, ఏఐఎస్‌బి జిల్లా కార్యదర్శి పృద్వి బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్‌లు మాట్లాడుతూ.. నగరంలో ఉన్న ఎస్ఆర్ బాలికల కళాశా లకు అనుమతులు లేకపోయినారెండు సంవత్సరాల నుంచి నడుపుతున్న విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్ఐవోకి ఫిర్యాదు చేసినా కళాశాలపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నాని ప్రశ్నించారు. జిల్లాలో ముడుపులు తీసుకుని కార్పోరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలను గాలికి వదిలే సిన ఆర్ఐఓను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్య మాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి రమణయ్య, ఆర్గనైజి ంగ్ కార్యదర్శి ఉమామహేష్, నాయకులు వంశీ ఆనంద్, సమీర్ మనోహర్ జగదీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న ఐక్య విద్యార్థి సంఘాల నేతలు

ఘనంగా సంత్ సూరదాస్ జయంతి వేడుకలు

అనంతపురం న్యూటౌన్, మే 17 ప్రభాతవార్త

.స్థానిక అనంతపురంలోని ఎస్ఎస్ బిఎన్ డిగ్రీ కళావాలలో బుధవారం తెలుగు, హిందీ బాషా విభాగాల ఆధ్వర్యంలో సంత్ సూరదాస్‌జయంతి వేడకులను సక్షమ్ జిల్లా అధ్యక్షులుసుంకు వేణుగోపాల్ వారి సైజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.ప్రభాకర్ రావు అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తగా విచ్చేసినటువంటి ఆశావారి శశాంక మౌళి(ఆర్ట్స్ కాలేజ్ వైస్‌ప్రిన్సిపాల్) మాట్లాడుతూ.. 16వ శతాబ్దంలో భక్తి ఉద్యమం అనే సాంస్కృతిక పునర్జీవనం లాంటిదని సూరదాసు సగుణ సంప్రదాయ వాది గొప్ప భక్తికవి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సంచాలక్ జిల్లా అధ్యక్షులు హినకర్, సక్షమ్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ భాను కిరణ్, కళాశాల సెక్రెటరీ డాక్టర్ కె.నిర్మలమ్మ, కళాశాల ప్రెసిడెంట్ పివి.రమణారెడ్డి, సభ్యులు, ఎ.ఎర్రిస్వామి, తెలుగు శాఖ అధ్య క్షులు డాక్టర్ నగరూరు రసూల్, డాక్టర్ ఎస్.ఓబి రెడ్డి, కుమారి వి.ఫిరోజ, హిందీ విభాగాధిపతి వి.రమాదేవి, సక్షమ్ సభ్యులు అనిమేషు, మల్లేష్, శీనానాయక్, నవీన్‌కుమార్, ధోనీ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని సభను జయప్రదం చేశారు.

సంత్ సూరదాస్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

రైతులను అప్పుల ఊబిలో నెట్టేస్తున్న బ్యాంకులు

- ఏపి రైతు సంఘం - భూమి తాకట్టుపైన మాత్రమే పంట రుణాలు ఇవ్వాలి

రాప్తాడు, మే 17 ప్రభాతవార్త

స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంటరుణాల రెన్యూవల్ చేయకుండా కేవలం వడ్డీలు మాత్రమే కట్టించుకుని రెన్యూవల్ చేయించడం చాలా దారుణమని ఏపి రైతు సంఘం మండల కార్యదర్శిపోతులయ్య పేర్కొన్నారు. బుధవారం రాప్తాడు మండల పరిధిలోని గాండ్లపర్తి పంచాయితీలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు (ఏపిజిబి)లో ఏపి రైతు సంఘం నాయకులు పంట రుణాల రెన్యూవల్ విధానం, వడ్డీలు, ఇతర సమస్యలను రైతులతో అడిగి తెలుసుకున్నారు.

అనంతరం బ్యాంకు మేనేజర్ మనోజ్‌రెడ్డికి రైతాంగ సమ స్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. బ్యాంకు మేనేజర్‌తో పోతులయ్య మాట్లా డుతూ.. రైతులు భూములు తాకట్టు పెట్టి పంట రుణాలు తీసు కుంటున్నప్పుడు జమిందారులతో హామీ పత్రాలు ఎందుకు తీ సుకుటున్నారని ప్రశ్నించారు. జామీను, హామీ పత్రాలు తీసుకో వడాన్ని తీవ్రంగా ఖండించారు. బ్యాంకుల వద్ద త్రాగునీరు, నీడ ఏర్పాటు చేయలని ఏపి రైతు సంఘం డిమాండ్ చేస్తోం దన్నా రు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం పో తులయ్య, నల్లపురెడ్డి, నారాయణస్వామి, తిమ్మయ్య, ముత్యాలమ్మ, నరసింహారెడ్డి నారా యణ రైతులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సబ్సిడి వేరుశనగ విత్తన వేరుశనగ నమోదు ప్రారంభం

శింగనమల, మే 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో సబ్సిడి విత్తన వేరుశనగ నమోదు జరుగుతోందని ఏఓ చిన్నమ్మ తెలిపారు. బుధవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ విత్తనం రావాల్సిన రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకుని, సంబంధిత రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకుని డబ్బులు చెల్లించాలని ఆమె తెలిపారు. అలాగే శింగనమల, చక్రాయుపేట రైతు భరోసా కేంద్రాల్లో 50 క్వింటాళ్ల వేరుశన క్కాయలు రావడం జరిగింది. గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు వ్యవసాయ సలహాక మిటీ సభ్యుల ఆమోదంతో విత్తన నాణ్యత పరిశీలించి వారు బాగున్నాయని నిర్ణయించిన తర్వాతనే దింపుకోవడం జరిగిందన్నారు. జనుము, పిల్లిపెసర విత్తనాలను కూడా నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు. మండల పరిధిలోని ఆకులేడు - 200 క్వింటాళుల , సిబండ మీదపలిల 100 క్వింటాళ్లు, జులా కాలువ 120, కల్లుమడి- 100, పెరవలి-100, రాచేపల్లి -300, సలకం చెరువు 290, శింగనమల 90, సోదన పల్లి 200, తరిమెల 50, ఉల్లికల్లు 60, వెస్ట్ నర్సాపురం 290 మొత్తం మండల వ్యాప్తంగా 1900 క్వింటాళ్లు విత్తన వేరుశనక్కాయలు కేటా యించినట్లు ఆమె తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అక్కమ్మ, సిబ్బంది అమరేష్, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

విత్తన నాణ్యతను పరిశీలిస్తున్న ఏఓ చిన్నమ్మ

ఉపాధ్యాయులకు ఇతర విభాగాల మాదిరి పదోన్నతుల ఛానల్ ఏర్పాటుకు కృషిచేయాలి

- ఎపి జేఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజుకు వినతి

- ఎన్‌టిఏ (నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్) నేతలు

అనంతపురం న్యూటౌన్, మే 17 ప్రభాతవార్త

ఉపాధ్యాయ ఆత్మగౌరవ ఉద్యమం-2లో భాగంగా ఉపా ధ్యాయులకు పదోన్నతి ఛానల్ ఇతర విభాగాలు మాదిరి ఏర్పా టుకు కృషి చేయాలని అమరావతి ఏసి చైర్మన్ బొప్పరాజుకి నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కరణం హరికృష్ణ వినతి పత్రం సమర్పించారు. ఉపాధ్యా యులు 2 దశాబ్దాలుగా నష్టపోతున్న వైనాన్ని తెలియజేయడం జరిగిందని చెప్పారు. జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులందు 70 శాతం ఉపాధ్యాయులకు పదోన్నతుల ద్వారా కల్పించాలి, +2 పాఠశాలల్లో 8, 9, 10, 11, 12 తరగతుల బోధనకు పాఠశాల సహాయకులకు హోదా కలిగిన పదోన్నతి కల్పించాలని కోరారు.

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నేడు సీమలో జల సమాలోచన

అనంతపురం, మే 17 ప్రభాతవార్త బ్యూరో

రాయలసీమ సమస్యలు-పరిష్కార మార్గాలపై గురువారం ఉదయం పది గంటలకు లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో వేమన అధ్యయన అండ్ అభివృద్ధి కేంద్రం ఆధ్వర్యంలో జరిగే సమాలోచనను జయప్రదం చేయాలని కేంద్రం సమన్వయకర్త, కేంద్ర సాహిత్య అకాడమి యువ పురస్కార గ్రహీత డా. అప్పిరెడ్డి హరినాథరెడ్డి కోరారు. కృష్ణా నదీజలాలపై బ్రిజేష్ ట్రిబ్యునల్ విచారణ నేపథ్యంలో రాయలసీమ ప్రాంత జలవనరులు, నీటి వాటా హక్కులు, పెండింగ్ ప్రాజెక్టులు తదితర అంశాలపై చర్చ జరుగుతుందని కార్యక్రమ నిర్వాహక సభ్యులు వెంకటేష్, రాజశేఖర్‌రెడ్డి, నాగేశ్వారెడ్డి తదితరులు పేర్కొన్నారు.

ఎరుకుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేద్దాం

- రాష్ట్ర అధ్యక్షులు సాకే చిరంజీవి

అనంతపురం సిటీ,

మే 17 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో ఎరుకుల సమస్యలు పరిష్కార దిశగా పని చేస్తామని ఆంధ్ర ప్రదేశ్ ఎరుకుల ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాకే చిరంజీవి పిలుపునిచ్చారు. ఆ సంఘం విస్తరణలో భాగంగా జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సాకే ముత్యాలమ్మను మంగళ వారం నియమించారు. ఈ సందర్భంగా సాకే ముత్యాలమ్మ మాట్లాడుతూ.. ఎరుకుల జాతి అభివృద్ధి కోసం ఐక్యమ త్యం కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సాకే గోవిందు, జిల్లా కార్యదర్శి లక్ష్మి, సంఘం నేతలు నాగరాజు, శివశంకర్, లక్ష్మణ్, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



మహిళాకమిటీని నియమిస్తున్న సాకే చిరంజీవి

వైనాట్ 175 జగనన్నకు సాధ్యమే

- టిడిపి వారికి మిగిలేది వంకాయ పులుసు..

- వైకాపా మండల కన్వీనర్ పట్నం నగేష్

శింగనమల,

మే 17 ప్రభాతవార్త

రానున్న సాధారణ ఎన్నికల్లో వైనాట్ 175 జగనన్నకు సాధ్యమేనని, టిడిపి నాయకులకు మిగిలేది వంకాయ పులేసని వైకాపా మండల కన్వీనర్ పట్నం నగేష్ విమర్శించారు. బుధవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావే శంలో ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని, కొంత మంది టీడీపీ నాయకులు చెబుతున్నది వాస్తవమేనని, 175 అసెంబ్లీ స్థానాలను సాధించడం జగనన్నకు సాధ్యమేనని సాధించి తీరుతారని, 2024 ఎన్నికలు పూర్తి అయిన తర్వాత జగనన్న నిజంగానే వంకాయ పులుసుకూడా మిగిలించే పరిస్థితి ఉండదని ఎద్దేవా చేశారు. అలాంటి వారికి రాష్ట్ర ప్రజలే బుద్దిచెబుతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేసిఎస్ శింగనమల వెంకటరమణ, గుజ్జల వెంకటరాముడు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఓబులపతి, డీలర్ ఆది, వైసీపీ నాయకులు దైవయత్నం, తిరుపాల్, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పట్నం నగేష్

హెడ్ కానిస్టేబుల్ మృతి చాలా బాధాకరం

- తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

శింగనమల,

మే 17 ప్రభాతవార్త

శింగనమల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్‌కాని స్టేబుల్ చంద్రశేఖర్ మృతి చాలా బాదాకరమని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పేర్కొన్నారు. గురు వారం హెడ్‌కానిస్టేబుల్ చంద్రశేఖర్ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఆయన మృతదేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. పోలీసుస్టేషన్‌కు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను క్షుణ్ణంగా విని తనదైన శైలిలో సమస్యను పరిష్కరించి చిరున వ్వుతో మాట్లాడటం చంద్రశేఖర్ నైజమని, అటువంటి ఆయనను కోల్పోయిన వారి కుటుంబానికి ఆ భగవంతుడు కొండంత ధైర్యాన్ని ఇవ్వాలని కోరు కున్నారు. ఆయన వెంట టీడీపీ నాయకులు దాసరి గంగాధర్, మాజీ ఎంపి టిసి కుళ్లాయప్ప, బెస్త నారాయణస్వామి, మారుతి తదితరులు పాల్గొన్నారు.



హెడ్‌కానిస్టేబుల్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న దండు శ్రీనివాసులు

డిప్యూటేషన్ టీచర్లపై విచారణ చేసి నివేదిక అందజేయండి

- ఉమ్మడి జిల్లా డీఈవో ఎం.సాయిరామ్‌కు కమీషనర్ ఆదేశం

వార్త ప్రభావం

అనంతపురం న్యూటౌన్, మే 17 ప్రభాతవార్త

అన్ని రకాల డిప్యూటేషన్లను రద్దు చేయాలని తాజాగా రాష్ట్ర విద్యాశాఖ కమీషనర్ జిల్లా విద్యాశాఖ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఆ జిల్లా అధికారులు ఆ ఉత్తర్వులను అమలు చేయకపోవడంపై ఈనెల 15న వార్త దినపత్రికలో విద్యాశాఖ కమీషనర్ ఆదేశాలు బేఖాతర్…! అనే శీర్షికతో కథనం ప్రచురితం అయింది. ఈ కథనానికి విద్యాశాఖ కమీషనర్ స్పందించారు. డిప్యూటేషన్లపై పనిచేస్తున్న టీచర్లపై విచారణ చేసి నివేదిక అందజేయాలని ఉమ్మడి జిల్లా డీఈవో ఎం.సాయిరామ్‌ను సోమవారం ఆదేశించారు. కమీషనర్ ఆదేశాల ప్రకారంగా డిప్యూటేషన్లపై పనిచేస్తున్న టీచర్లు-హెచ్ ఎంలపై విచారణ చేయడానికి విచారణ అధికారులను నియామిస్తున్నారు. ఉమ్మడి జిల్లా డీఈవో మంగళవారం డి.హీరేహాల్ మండలం సోమలాపురం హైస్కూల్లో పనిచేస్తూ డిప్యూటేషన్‌పై శ్రీ సత్యసాయి జిల్లాలో పనిచేస్తున్న పిడి మొరార్జీ యాదవ్, శింగనమల మండలం ఆనందరావు పేట యుపిస్కూల్లో పనిచేస్తూ డిప్యూటేషన్‌పై సమగ్ర శిక్షలో పనిచేస్తున్న టీచర్ ఓబిరెడ్డి, గార్లదిన్నె మండలం కల్లూరు ఆర్ఎస్ హైస్కూల్లో పనిచేస్తూ డిప్యూటేషన్‌పై సమగ్రశిక్షలో పనిచేస్తున్న గురుమునిలను పిలిపించి వారి డిప్యుటేషన్లపై ఆరా తీశారు.

ఈఈ పేరుతో డిప్యూటేషన్ ఆర్డర్లు : శ్రీ సత్యసాయి జిల్లా రొళ్ల జెడ్పీహెచ్ఎస్ పిడి ఓబిళేసు, అనంతపురం జిల్లా బెళుగుప్ప మండలం రామసాగరం జెడ్పీహెచ్ఎస్ పిడి నారాయణ, శింగనమల జెడ్పీహెచ్ఎస్ పిడి నందకుమార్, బెళుగుప్ప మండలం తగ్గుపర్తి జెడ్పీహెచ్ఎస్ పిడి రామచంద్ర డిప్యూటేషన్‌పై అనంతపురం సమగ్రశిక్షలో పనిచేయ డానికి జిల్లా కలెక్టర్ పేరుతో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతకంతో ఉత్తర్వులు ఉన్నట్లు డీఈవో గుర్తించారు. అయి తే ఈ నలుగురులో శ్రీ సత్యసాయి జిల్లాలో పనిచేస్తున్న ఒక పిడి ఉండటం గమనార్హం.

ఆ ముగ్గురు వివరాలు కూడా తెప్పించుకుంటాము : శ్రీ సత్యసాయి జిల్లా సోమందేపల్లి మండ్లీ హైస్కూల్ హెచ్ఎం డిప్యూటేషన్‌పై సమగ్రశిక్షలో ఎంఐఎస్, ప్లానింగ్ కోఆర్డినేటర్‌గా ఈనెల 1వ తేదీ నుంచి పనిచేస్తున్న మదన్ మోహన్, రొళ్ల మండలం కాకి హైస్కూల్ టీచర్ డిప్యూటేషన్లపై సమగ్ర శిక్షలో పనిచేస్తున్న రామాంజినేయులు, అనంతపురం జిల్లా డి.హీరేహాల్ మండలం సోమలాపురం హైస్కూల్ పిడి డిప్యూటేషన్‌పై శ్రీ సత్యసాయి జిల్లాలో పనిచేస్తున్న మొరార్జీ యాదవ్ డిప్యూటేషన్‌కు సంబంధించిన వివరాలను శ్రీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ డీఈవో ద్వారా తెప్పించుకొని విద్యాశాఖ కమీషనర్, జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని ఉమ్మడి జిల్లా డీఈవో ఎం.సాయిరామ్ వార్తకు తెలిపారు.

ఉమ్మడి జిల్లా సమగ్రశిక్ష కార్యాలయం

మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం రూరల్, మే 17 ప్రభాతవార్త:

అనంత రూరల్ తెలుగుదేశం పార్టీ మండలం రాచానపల్లి పంచాయితీ సిండికేట్‌నగర్ టిడిపి నాయకుడు బండి ఈశ్వరయ్య కుటుంబ సభ్యులు ప్రయాణిస్తున్న కారు మంగళవారం రాత్రి పెనుకొండ సమీపంలో బోల్తా పడి కారులో ప్రయానిస్తున్న బండి ఈశ్వరయ్య,భార్య కృష్ణవేణీ గాయపడి నగరంలోని ఒక ప్రైవేట్ హస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయంను నాయకుల ద్వారా తెలుకున్న మాజీ మంత్రి పరిటాల సునీత నాయకులతో కలసి హాస్పిటల్‌కు వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులు ఎలా ఎన్నాయని డాక్టర్లను అడిగితెలుసుకున్నారు.అదే విధంగా ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మరణించి బండి ఈశ్వరయ్య కుమారుడు చరణ్ తేజ్ మృతి చెందడంతో చరణ్ తేజ్ మృతికి ఆమె సంతాపం తెలియజేశారు.ఈ సంఘటన విషయం తెలిసిన వెంటనే రూరల్ మండల కన్వీనర్ జింకా సూర్యానారాయణ సంఘటన స్థలానికి వెళ్లి ప్రమాదంలో మృతి చెందిన చరణ్ తేజ్ మృతిదేహాన్ని సంఘటన స్థలం నుంచి పెనుకొండ ప్రభుత్వా సుపత్రి లోని మార్చురీకి తరలించంతో బుధవారం ఉదయం అక్కడి పోలీసులతోను, ఆసుపత్రి డాక్టర్లుతోను మాట్లాడి తొందరగా పోస్ట్ మార్ట అయేలా చూడాలని మాజీ మంత్రి పరిటాల సునీత కోరారు.

మృతుని కుటుంబ సభ్యులను పరామర్శి స్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

బాల్య వివాహాలను అరికట్టాలి - ఎంపిడిఓ బాబా ఫక్రుద్దీన్, కార్యదర్శి ముత్యాలరెడ్డి

అనంతపురం రూరల్, మే 17 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలోని గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా వాటిని అరికట్టాడడంలో వలంటర్లీలే కీలక పాత్ర అని ఎంపిడిఓ బాబా ఫక్రుద్దీన్, పంచాయితీ కార్యదర్శి ముత్యాలరెడ్డి వలంటర్లీకు తెలియజేశారు. బుధవారం రాజీవ్‌కాలనీ సచివాలయంలో బ్యాంక్ సిబ్బంది, గ్రామ వలంటర్లీతో వారు సమావేశం నిర్వహించి బాల్య వివాహాలు జరగకుండా ఏవిధంగా నియంత్రణ చర్యలు తీసుకోవలో వలంటర్లీకు అవగాహణ కల్పించి బాల్య వివాహలు అరికట్ట డంలో మీదే కీలక పాత్ర అన్నారు.వీటిని అరికట్టడంలో ఏదైనా కారణం చేత అరికట్టలేని పరిస్థితులు ఉన్న యెడల తక్షణ సమాచారాన్ని ఐసిడిఎస్ అధికా రులకు తెలియజేయాలన్నారు .గ్రామాల్లో బ్యాంక్ ఖాతా ఉన్న పేద ప్రజలకు తప్పకుండా పిఎంజేజబీవై, పిఎంఎస్‌బీవై పథకాలలో నమోదు చేయించాల న్నారు, ఇందు కోసం ఏర్పాటు చేసి ప్రత్యేక డ్రైవ్‌ను విజయ వంతం చేయాలని బ్యాంక్ సిబ్బందికి, వలంటర్లీకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటి సిలు,సచివాలయ కార్య దర్శు,బ్యాంక్ సిబ్బంది, వలంటర్లీ పాల్గొన్నారు.

వలంటర్లీతో సమావేశం నిర్వహిస్తున్న అధికారులు

ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తే కఠిన చర్యలు - అనంతపురం డీఈఓ ఎం.సాయి రామ్

అనంతపురం న్యూటౌన్, మే 17 ప్రభాతవార్త

వచ్చే విద్యా సంవత్సరం 2023-24కు సంబంధించి అడ్మిషన్ల ప్రక్రియ ఇంకా మొదలవలేదని అనంతపురం డీఈఓ ఎం.సాయిరామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయితే కొన్ని పాఠశాలల నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టి అప్పుడే విద్యార్థులను ప్రలోభ పెడుతూన్నయని తమ దృష్టికి వస్తున్నాయని, వివిధ విద్యార్థి సంఘాల ఫిర్యాదుల ఉద్దేశించి అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల వారికి పత్రికా ముఖంగా నిర్దిష్ట సూచనలు జారీ చేస్తున్నామన్నారు.

ఏ ఒక్కరైనా నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు చేసుకున్న, లేక అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిసినా, అందుకు తావిచ్చేలా అడుగులు వేసినా వెంటనే ఆ పాఠశాలలకు ఎడ్యుకేషన్ యాక్ట్‌ప్రకారం జరిమానా విధించడమే కాకుండా, వారి గుర్తింపు లను రద్దు చేసే విషయమై తగు చర్యలు తీసుకుంటామన్నారు. కాబట్టి అన్ని ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యాల వారు ముందస్తు అడ్మిషన్లు నిర్వహించ కూడదన్నారు. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కూడా ప్రలోభాలకు గురి కాకుండా, హడావుడిగా వారివారి పిల్లల భవిష్యత్తుని నిర్ణయించ వద్దని సూచి ంచారు. పాఠశాలల పునఃప్రారంభం అయిన తర్వాత మాత్రమే వారి వారి పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజల ముందు రాష్ట్ర ప్రభుత్వాన్ని దోషిగా నిలబెడతాం

- బిజెపి నియోజకవర్గ కన్వీనర్ రవిరాజ్

గార్లదిన్నె, మే 17 ప్రభాతవార్త

గార్లదిన్నె భారతీయ జనతా పార్టీ శింగనమల నియోజకవర్గం లో ప్రజల సమస్యల మీద, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దాలను నెరవేర్చినందున ప్రజా ఛార్జీ షీటు దాఖలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సూర్య పాల్గొన్నారు. బుక్కరాయ సముద్రంలో వైసిపి ఎమ్మెల్యే జొన్న లగడ్డ పద్మావతి ఎన్నో హామీలు ప్రజలకు వరాల జల్లులు కురిపించారు. కానీ ఎమ్మెల్యే తర్వాత వాగ్దానాలను విమర్శించారు. పేరుకే ఎస్సి ఎమ్మెల్యే అని మొత్తం వారి వర్గానికి కొమ్ముకాస్తున్నారని విమర్శి ంచారు. ఎన్నికల వాగ్దా నాలు భాగంగా నిరుద్యోగులకు పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని చెప్పి చేతులెత్తేశారని విమర్శించారు. రైతులకు 12500 ఇస్తామని చెప్పి నట్టేట ముంచారని విమర్శించారు. మండలంలో భూ కబ్జాలు పెరిగిపో తున్నాయని అన్నారు. రేషన్ షాపులో బియ్యం, కందిపప్పు, చక్కర గత కొన్ని నెలలుగా ఇవ్వకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ హామీలన్ని విస్మరించినందుకు రాష్ట్ర ప్రభుత్వంపై చార్జి షీటు దాఖలు చేయాలని బుక్కరాయసముద్రం పోలీస్‌స్టేషన్ చార్జి షీటు దాఖలు చేశారు. కార్యక్రమంలో అసెంబ్లీ నాయకులు గోపాల్, శివ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదు చేస్తున్న బిజెపి నియోజకవర్గ కన్వీనర్ రవిరాజ్ తదితరులు

అభివృద్ధికి పాటుపడండి

- ఎంపీపి భోగాతి మురళీమోహన్‌రెడ్డి

పామిడి, మే 17 ప్రభాతవార్త

అధికారులంతా అభివృద్ధికి పాటుపడుతూ ప్రజాసంక్షేమానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనావుందని ఎంపీపీ భోగాతి మురళీ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు బుధవారం ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి అధ్యక్షతన ఎంపిడిఓ ప్రభాకర్ ఆధ్వర్యం లో మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈసం దర్భంగా ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు లావ నూరు శోభామధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి, ప్రజాసంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే అభివృద్ధి పనులను చేపడుతున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా చేయూతను అందిస్తుందని తెలిపారు. ప్రజాప్రతినిధుల సమన్వయంతో అధికారులు సంక్షేమ పథకాలను ప్రజల ధరికి చేరుస్తూ వారి అభ్యున్నతికి పాటుపడుతూ ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలు.. వాటి పనితీరుపై వివరించారు. ఈఓఆర్‌డి శశికళ, వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర, ఏపిఎస్పీడీసీఎల్ ఏఈ మధుసూదన్, ఎంఈఓ జయానాయక్, వైస్‌ఎంపీపీలు నక్కా సౌభాగ్యమ్మ, కాయల మహేష్, ఎంపీటీసీలు మజ్జిగ రాజశేఖర్, సుధర్శనశర్మ, సర్పంచులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి.

కోరిన కోర్కెలు తీర్చి గ్రామ దేవత నసనకోట ముత్యాలమ్మ

- అత్యంత వైభవంగా నసనకోట ముత్యాలమ్మ, దుర్గమ్మ అమ్మవారి ఊరేగింపు

నసనకోట ముత్యాలమ్మ-దుర్గమ్మ అమ్మవారు

అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

రాప్తాడు, మే 17 ప్రభాతవార్త

అత్యంత వైభవంగా నిర్వహించిన నసనకోట ముత్యాలమ్మ, దుర్గమ్మ అమ్మవార్ల ఊరేగింపు మండల కేంద్రంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. మా గ్రామంలో ఏ ఆటంకాలు జరగకుండా పాడి పంటలు బాగా పండించాలని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జీవించాలని నసనకోటలో ఉండే ముత్యాలమ్మ, దుర్గమ్మ అమ్మవాళ్ల మా గ్రామ వాసులకు కోరిన కోర్కెలు తీర్చే గ్రామ దేవతగా భక్తుల పాలిట కొంగు బంగారంగా నిలిచే తల్లిలా నిలుస్తుందని ప్రతి సంవత్సరం ఒక్కసారి అత్యంత ప్రతిష్టాత్మకంగా మాడ వీధులు గుండా ముత్యాలమ్మ, దుర్గమ్మ, అమ్మవారి ఊరేగింపు నిర్వహిస్తామని ఈ ఊరేగింపులో మా గ్రమం మొత్తం పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటారని తెలిపారు.

ఎస్ఏ పదోన్నతుల జాబితాపై అభ్యంతరాలు తెలపండి

అనంతపురం న్యూటౌన్, మే 17 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఆదేశాల మేరకు పాఠశాల సహాయకులు (ఎస్ఎ)గా పదోన్నతి పొందుటకు అర్హత కలిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు (ఎస్‌జిటి) వారి యొక్క సీనియారిటీ జాబితాను అనంతపురం జిల్లా విద్యాశాఖాధికారి బ్లాగ్‌స్పాట్‌లో పొందుపరిచినట్లు డీఈఓ ఎం.సాయిరామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీనియారిటీ జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉన్నచో అనంతపురం జిల్లా విద్యాశాఖా ధికారి కార్యాలయంలో ఈ నెల 18, 19 తేదీల్లో తెలియజేయాలన్నారు. సీనియారిటీ జాబితాలో ఉండి పాఠశాల సహాయకులు (ఎస్ఎ)గా పదోన్నతి పొందుటకు ఇష్టం లేకపోతే కూడా తమ అన్ విల్లింగ్ లెటర్‌ను తెలియజేయాల్సిందిగా ఆదేశించడమైంది.

డీఈసెట్ నోటిఫికేషన్ విడుదల

అనంతపురం న్యూటౌన్, మే 17 ప్రభాతవార్త

ప్రభుత్వ జిల్లా విద్య, శిక్షణ సంస్థల్లో అందించే రెండేళ్ల డిప్లమో ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌లో ప్రవేశానికి, డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కామన్‌ఎంట్రెన్స్ టెస్ట్ కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అనంతపుంర డీఈఓ ఎం.సాయిరామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి ప్రైవేట్ ప్రాథమిక ఉపాధ్యాయ శిక్షణా సంస్థల అధ్యక్షులు ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 11 నుంచి 28వ తేదిలోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను మాత్రమే సమర్పించడానికి అర్హత ఉంటుందన్నారు. ప్రమాణాలు, మార్గదర్శకాలతో పాటు వివరణాత్మక నోటిఫికేషన్‌ను ఈ నెల 9 నుంచి సంబంధిత వెబ్ సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మాన్యువల్ అప్లికేషన్లు ఏ రూపంలోనూ అంగీకరించబవు అన్నారు.

CHANGE OF NAME
I, VANDANAREDDY VUTUKURU GOPALREDDY(old Name) D/o. GOPALA REDDY VUTUKUR NARASAIAH, D.NO: 21-9-370, S. SADLAPALLI, HINDUPUR, Sri Satya Sai District. Changing my Name from VANDANAREDDY VUTUKURU GOPALREDDY (old Name) to VANDANA REDDY VUTUKUR GOPALA REDDY (New Name). Hence forth I am. being called as VANDANA REDDY VUTUKUR GOPALA REDDY for all purposes.

అన్నపూర్ణ స్టూడియోస్, క్యూబ్ సినిమా సంయుక్తంగా

స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ వర్చువల్ ప్రొడక్షన్ స్టేజ్

ఇండియన్ మీడియా బిజినెస్ దిగ్గజాలు అన్నపూర్ణ స్టూడియోస్, క్యూబ్‌సినిమా .. ఈరెండు సంస్థలు సంయుక్తంగా హైదరాబాద్‌లో ది ఎఎన్నార్, వర్చువల్ ప్రొడక్షన్ స్టేజ్‌ను ఏర్పాటు చేశాయి. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ ఐసీవిఎఫ్ఎక్స్ (ఇన్‌కెమెరా విజువల్ ఎఫెక్ట్స్) వల్ల ఫిల్మ్ మేకర్స్

ప్రొడక్షన్ ప్రాసెస్‌ను సులభతరం చేయటానికి వీలవుతుంది. ఎఎన్నార్ వర్చువల్ ప్రొడక్షన్ స్టేజ్ ఈ విషయంపై 2022 అక్టోబర్ నుంచి రకరకాల ప్రయోగాలు చేస్తోంది.. ఇప్పటికే కొన్ని సినిమాలు యాడ్స్, మ్యూజిక్ వీడియోలను కూడ షూట్ చేసింది.. వాటన్నిటినీ పరిశీలించాక వర్క్‌ఫ్లో సొల్యూ షన్ నాణ్యత బాగుందని ఫిల్మ్ మేకర్స్‌కి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఎలాంటి హద్దులు లేకుండా ఫిల్మ్ మేకర్స్ తమ క్రియేటివ్ గోల్స్ అచీవ్ చేయటానికి ఇది ఉపయోగపడుతుంది.. ఈసందర్భంగా క్యూబ్ సినిమా ఫౌండర్ పంచపకేశన్ మాట్లాడుతూ అన్నపూర్ణ స్టూడియోతోకలిసి పనిచేయటం ఆనందంగా ఉందన్నారు. మనదేశంలోనూ, ప్రపంచ వ్యాప్తంగానూ ఉనన ఫిల్మ్ మేకర్స్ కోసం మేం ఈ అత్యాధునిక టెక్నాలజీని పరిచయంచేస్తున్నామని తెలిపారు.

బిచ్చగాడు-2 ప్రీరిలీజ్ ఈవెంట్

విజయ్ అటోనీ స్వీయ దర్శకత్వంలో బిచ్చగాడు2 సినిమా మే19న విడుదల కానుంది.. అజయ్ అంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్‌పై ఫాతిమా విజయ్ అంటోనీ ఈసినిమాను నిర్మించారు.. విజయ్ అంటోనీకి జోడీగా ఈసినిమాలో కావ్యా థాపర్ నటించారు.. తెలుగులో ఈసినిమాను ఉషా పిక్చర్స్ బ్యానర్‌పై విజయ్‌కుమార్, వీరనాయుడు సంయుక్తంగా మే 19న భారీఎత్తున రిలీజ్ చేస్తున్నా రు. తాజాగా ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌కు అడివి శేష్, ఆకాశ్‌పూరి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. అడివి శేష్ మాట్లాడుతూ, ఉషా పిక్చర్స్ నాయుడు గారికి థాంక్స్ అన్నారు.. సురేష్‌గారు నా కెరీర్ ప్రారంభం నుంచి అండగా ఉన్నారని అన్నారు. బిచ్చగాడు సినిమాలో నంబర్

ప్లేట్ సీన్ నాకు చాలా ఇష్టం అన్నారు. ఈచిత్రం కోసం ఫాతిమా, విజయ్‌గార్లుచాలా ప్రాణంపెట్టి చేశారన్నారు.. కావ్య తెలుగులో చాలా పెద్ద హీరోయిన్ అవుతుందన్నారు. 19న బిచ్చగాడు 2 సినిమా థియేటర్లలో రాబోతోందని తెలిపారు. కార్యక్రమంలో విజయ్ అంటోనీ మాట్లాడుతూ, తెలుగుప్రేక్షకులు చూపిస్తున్న అభిమానానికి థాంక్స్ అన్నారు. కమర్షియల్ సినిమాలు తీయటం చాలా ఈజీ అనుకుంటారని, కానీ పూరి జగన్నాథ్‌గారు అద్భుతంగా తీస్తుంటారని అన్నారు. ఆయన కుమారుడు ఆకాష్‌పూరి ఇక్కడకు రావటం ఆనందంగా ఉందన్నారు.. ఈచిత్రం అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు. ఫాతిమా విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ, విజయ్ అంటోనీకి తెలుగు ప్రేక్షకుల నుంచి ఎక్కువ ప్రేమ వస్తుందన్నారు.. బిచ్చగాడు సినిమాను పెద్దహిట్ చేశారన్నారు.ఆడియెన్స్ ఆయన్ని ప్రోత్సహిస్తూనే ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ విజయ్, కావ్యా థాపర్, లిరిక్ రైటర్ భాషాశ్రీ తదితరులు మాట్లాడారు.

'తారంగ' రిలీజ్‌కు రెడీ

ఎస్ఆర్‌కె ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మితమువుతున్న చిత్రం తారంగ.. షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది.. ఈ సందర్భంగా తెలుగు ఫిల్మ్‌ఛాంబర్ లో యూనిట్ మీడియాతోమాట్లాడింది.. సీనియర్ హీరో సుమన్ మాట్లాడుతూ ఈచిత్రం చాలా బాగా నచ్చిందన్నారు. తక్కువ సమయంలోనే చిత్రం పూరి చేసుకుని విడుదలకు సిద్ధమైందన్నారు.. ఈచిత్రం లో నిర్మాత శ్రీనివాస్‌రెడ్డి ఒక మంచి పాత్ర పోషించారు.. ఈసినిమాలోకథ,మాటలు, ఫైట్స్ ప్రేక్షకులను రంజింపజేసేలా ఉన్నాయని అన్నారు.. హీరోలుగా నటించిన కట్ల ఇమ్మార్చెల్, కట్ల డాండి బాగా నటించారని అన్నారు. హీరోయిన్ కొత్త అమ్మాయి జా.నాగేశ్వరుని చాలా బాగా నటించిందన్నారు. ఈచిత్రం త్వరలోనే ప్రేక్షకులముందుకు రాబోతోందని అందిరికీ నచ్చేలా ఉంటుందన్నారు. సీనియర్ నటి కవిత మాట్లాడారు. జూలై నెలలో విడుదల చేయటానికి సన్నాహాలుచేస్తున్నామని నిర్మాత శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

'బేబీ' మూవీ థర్డ్ సింగిల్

మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్కేఎన్ నిర్మాణంలో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ తదితరులు నటిస్తున్న చిత్రం బేబీ... ఈచిత్రం నుంచి ఇప్పటికే రెండు పాటలు విడుదలై మంచి స్పందన అందుకున్నాయి.. ఇపుడు ప్రేమిస్తున్నా.. అనే మూడ పాటను తాజాగా విడుదలచేశారు. ఈపాటను నేషనల్ క్రష్ రష్మిక మందన్నా చేతులమీదుగా విడుదల

చేశారు.. కార్యక్రమంలోమారుతి మాట్లాడుతూ, ఒక్కోపాట, ఒకో క్క ప్రమోషన్ జనాల్లోకి రీచ్ అవుతోందన్నారు.. ఒక్కోపాటకు మిలియన్ వ్యూస్ వస్తున్నాయని తెలిపారు. ఇలాంటి గొప్ప కంటెంట్‌ను సాయి రాజేష్ తీశారన్నారు. టీం అంతా కష్టపడుతోందని అన్నారు.. సందీప్‌రాజ్ మాట్లాడుతూ, ఇది నాకు ప్రత్యేకమైన ఈవెంట్ అన్నారు. యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ అన్నారు.. సాయి రాజేష్, రష్మిక మందన్నా, ఆనంద్ దేవరకొండ, నిర్మాత ఎస్కేఎన్, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య, సురేష్, ఎడిటర్‌విప్లవ్ నైషధం, సింగర్ శ్రీరామచంద్ర, రోహిత్, సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిన్ తదితరులు మాట్లాడారు.

తండ్రీ కొడుకుల ఎమోషనల్ జర్నీ

వీరయ్య అంగవైకల్యంతో ఇబ్బంది పడుతున్నా కొడుకుని మాత్రం ఎంతో ప్రేమగా చూసుకుంటూ ఉంటాడు.. వీరయ్య కొడుక్కి మాత్రం విమానం ఎక్కాలని ఆలోచనలతోఎపుడూ తన చుట్టూ ఉన్నవారిని ప్రశ్నిస్తూనే ఉంటాడు.. తండ్రిని కూడ విమానం ఎక్కించమని బతిమాలుకుంటూ ఉంటాడు.. బాగా చదువుకుంటే నువ్వే విమానం ఎక్కవచ్చని కొడుకుతో అంటుంటాడు వీరయ్య. తండ్రీ కొడుకుల మధ్య అసలు ఈ విమానం సంగతి ఏంటి తెలుసుకోవాలంటే విమానం సినిమా చూడాల్సిందే అంటున్నారు మేకర్స్..తాజాగా ఈచిత్రం టీజర్‌ను విడుదల చేశారు. తండ్రి పాత్రలో సముద్రఖని నటించగా, కొడుకగా మాస్టర్ ధ్రువన్ చేశారు.

ఫ్యామిలీ అంతా కలిసి ఎంజాయ్ చేసేలా ఉంటుంది....

స్వప్న సినిమా నిర్మాణంలో నందిని రెడ్డి దర్శకత్వంలో రాబోతున్న రూపొందిన చిత్రం 'అన్నీమంచి శకుమనములే'.. సంతోష్ శోభన్,మాళవిక నాయర్ ప్రధానపాత్రల్లో నటించారు. మిత్ర విందా మూవీస్ తో కలిసి ప్రియాంకా దత్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. మే 18న (గురువారం) ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా దర్శకురాలు **నందినిరెడ్డి** మీడియాతో మాట్లాడారు.

ఫీల్ గుడ్‌ఫ్యామిలీ సినిమా కనుక లైన్ పెద్దగా ఉండదు..ఈచిత్రాన్ని ఎలా కొత్తకోణంలో చూపించ బోతున్నారు?

ఇది కొత్త పాయింట్ నోడౌట్... అందులో రాయటానికి మంచి స్కోప్ ఉంది.. సంతోష్, మాళవికతోపాటు మిగిలిన పాత్రలకూ ప్రాధాన్యత ఉన్న కథ ఇది.. సహజంగా హీరోహీరోయిన్లకు ఫాదర్, మదర్ ఉంటారు. బొమ్మరిల్లులో ప్రకాష్‌రాజ్ పాత్ర. అన్నింటికీ ఇన్‌వాల్వ్ అవుతూ ఉంటుంది. అలాగే అన్ని మంచి శకునములే విషయానికి వచ్చేసరికి పాత్రలన్నీ తీసుకునే నిర్ణయాలకు కనెక్షన్ ఉంటుంది..విక్టోరియా పురం అనే ఊరి కథ. ఆ ఊరికి ఈ పాత్రలకు సంబంధం ఏంటి? లవ్‌స్టోరీకి ఏమిటి సంబంధం? ఇలా అన్ని లింక్‌తోనూ ఉంటాయి.. అసలు ఇలాంటి కథకు చాలా పాత్రలు ఉండటం వారికి తగిన న్యాయం చేయటం అనేదే గొప్ప ఛాలెంజ్.

విక్టోరియా పురం అనేది కథకు ఏంటి సంబంధం?

ఆంధ్ర, తమిళనాడు బోర్డర్‌లో ఉన్నదే విక్టోరియాపురం.. కాఫీ తోటలకు ప్రసిద్ధి. అక్కడ చెఫ్ పెట్టే కాఫీని రాణి చాలా ఇష్టంగా తాగుతారు. అలా ఆ ఊరు ఫేమస్ అయ్యింది.. కాఫీ ఎస్టేట్, రెండు కుటుంబాలు, నాలుగు జనరేషన్స్,కోర్టు కేసు ఇలా అన్నిఅంశాలతో ఫ్యామిలీ ఎమోషన్స్‌తోప్రేక్షకులను కట్టిపడేసేలా ఉంటుంది.

ఇందులోఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?

కథకు కావాల్సిన అంశాలు ఉంటూ కథ జరిగే క్రమంలో అందరికీ ఎమోషన్ కనెక్ట్ అయ్యేలా ఉంటాయి... దాంతోపాటు ఎంటర్‌టైన్ చేశామాలేదా అనేది కూడ చూసుకుంటాను.. అందుకే అన్ని పాత్రలతో అల్లుకుపోతూ అందరినీ మెప్పించే ప్రయత్నం చేశా.. ఓ బేబీలో సెకండాఫ్ కీలకం.. ఇందులో అంతే ప్రేక్షకుల్ని టచ్ చేస్తుంది.

రచయిత లక్ష్మీభూపాల్‌తో మీ జర్నీ?

తను నా బ్రదర్ లాంటి వాడు. ఎమోషన్ సీన్స్ బాగా రాయగలడు.. నా సినిమాకు భూపాల్ ప్రేమతో రాస్తాడు.. కథ చర్చించుకున్నపుడు అంచనాల వేయగలడు. అంత ముందు చూపు ఉన్న తనకి.

చాలా గ్యాప్ తర్వాత వాసుకి, షావుకారు జానకి, గౌతమి వంటి వారిని ఎంపిక చేసుకోవటానికి కారణం?

వీరందరినీ కథ డిమాండ్ మేరకు తీసుకున్నాం రాజేంద్రప్రసాద్ లాంటి ఆర్టిస్టు ఉంటే వారిస్థాయికి తగినవారు కావాలి.. రావు రమేష్, నరేష్ వీళ్లంతా బిజీగా ఉన్నారు.. వారందరూ ఫ్యామిలీగా ఫీల్‌అయి ఈసినిమాను ఇంట్రెస్ట్‌తోచేశారు. ఇక మాళవిక మదర్ అంజుతో సహాకొత్తవారు అయితే స్క్రీన్‌పై ప్రేక్షకుడు ఎంజాయ్ చేస్తారని తీసుకున్నాం..

దర్శకులుగా గ్యాప్ రావటానికి కారణం ఉందా?

నాకు స్క్రిప్టును పూరీగారిలా స్పీడ్‌ఆ రాయటం కుదరదు.. సోలో రచయితగా రాస్తున్నపుడు టైం పడుతుంది.. అందుకే ఇపుడే రచయితల టీమ్‌ను పెట్టుకున్నాను.. ఈసినిమాకు నాకు మంచి ప్లాట్ దొరికింది. నాకు పెద్దగా గ్యాప్ అన్పించలేదు.. ఎందుకంటే ఆ గ్యాప్‌లో కథలు రాసుకున్నా..

అన్నీ ఫ్యామిలీస్ ఫ్రెండ్లీ కథలేనా? కొత్తవి ఏమైనా చేస్తున్నారా?

నా నెక్స్ట్‌చిత్రం ఊహించని కథతో రాబోతున్నా.. వినూత్నంగా ఉంటుంది

నరేష్ మళ్లీ పెళ్లి నుంచి మరో సాంగ్

సీనియర్ నటుడు నరేష్ గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టు మళ్లీ పెళ్లి హ్యూజ్ బజ్‌ను క్రియేట్‌చేస్తోంది.. యూనిక్ కథతో తెరకెక్కుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో పవిత్ర లోకేష్ హీరోయిన్.. మెగా మేకర్ ఎమ్మెస్ రాజు రచన, దర్శకత్వం వహించారు. విజయకృష్ణ మూవీస బ్యానర్‌పై నరేష్ స్వయంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమాకు సంబంధించిన ప్రమోషన కార్యక్రమాలు జోరుగాసాగుతున్నాయి.. ఫస్ట్‌లుక్, గ్లింప్స్, టీజర్, పాటలు ఇలా ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి కావేరి గాలిలా పాటను విడుదల చేశారు. సురేష్ బొబ్బిలి సంగీతం అందిస్తున్నారు. మనసును హత్తుకునే మెలొడియస్ ట్యూన్‌గా కంపోజ్ చేశారు. నరేష్‌అయ్యర్ ఆలపించిన ఈ పాటకు అనంతశ్రీరామ్ సాహిత్యం ఆకర్షణగా నిలిచింది.. సురేష్ బొబ్బిలి, అరుల్‌దేవ్ కలిసి సంగీతం అందించారు.. జయసుధ, శరత్‌బాబు కీలకపాత్రల్లో కన్పించనున్నారు.. వనిత విజయకుమార్, అనన్య నాగళ్ల, రోషన్, రవివర్మ, అన్నపూర్ణ, భద్రం, యుక్త, ప్రవీణ్‌న యండమూరి, మధు తదితరులు నటిస్తున్నారు. మే 26న ఈచిత్రం థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

SWAPNA CINEMA
'ఈసారి వేసవికి చల్లని చిరుగాలి.'
MITRA VINDA Movies
a Mickey J Meyer musical
అన్నీ మంచి శకునములే
నేడే విడుదల
BV NANDINI REDDY PRIYANKA DUTT
SONY MUSIC RATNADEEP

జయతి ప్రధాన పాత్రలో 'నా ఫ్రెండ్‌దేమో పెళ్లి'

నివృతి వైబ్స్ మంచి వాల్యూస్‌తో ఆడియో, విజువల్ కంటె ంట్‌ను అందించటంలో ఎపటికపుడు తన ప్రతిభను నిరూపించు కుంటూనే ఉంది.. ఈ సంస్థ ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేకమైన స్థానాన్ని సంపా దించుకుంది.. గడచిన రెండేళ్లలో, తెలుగు, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో 50కిపైగా మ్యూజిక్ వీడియో సాంగ్స్‌ను అందించింది.. ఇపుడు మరో తెలంగాణ జానపద పాట మ్యూజిక్ వీడియో గా వచ్చింది. నా ఫ్రెండ్ దేమో పెళ్లి.. అంటూ సాగే ఈ పాటలో జయతి ప్రధాపాత్రలో నటించింది.. బుల్లితెరపై వెన్నెల ప్రోగ్రామ్‌తో తిరుగులేని క్రేజ్, ఇమేజ్‌ను దక్కించుకున్న జయతి ఈ సాంగ్‌లో అద్భుతమైన హావ భావాలతో, మూమెంట్స్‌తో కట్టి పడేసింది.. ఈ మధ్యకాలంలో విడుదలైన సెన్సే షనల్ పాటలకు సంగీతాన్ని అందిస్తున్న మ్యూజిక్ డైరెక్టర్ బీమ్స్ సిసిరోలియో నా ఫ్రెండ్‌దేమో పెళ్లి. సాంగ్‌కు సంగీత సారథ్యం అందించారు.. శ్రావణభార్గవి అద్భుతంగా ఆల పించారు. యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ డిజిటల్ మాధ్య మంలో ఒక బిలియన్ వ్యూస్ ఉన్న ఫ్లాట్‌ఫామ్స్ నివృతి వైబ్స్ సొంతం చేసుకుంది.. 2024 పూర్తయే సరికి 150 పైచిలుకు మ్యూజిక్ వీడియో సాంగ్స్ ను అందించటానికి సన్నాహాలు చేస్తున్నట్టు తెలిపారు.